





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 9 సెప్టెంబరు 2025
పేజీలు 8


## అసంపూర్తి మెడికల్ కళాశాలలను
# పిపిపి మోడల్‌లో నిర్మిస్తాం

- 18.8 శాతం పనులు చేసి 80 శాతం పూర్తి అని వైకాపా చెప్పుకోవడం సిగ్గుచేటు
- మెడికల్ కళాశాలను పూర్తిచేసి 2026-2027లో తరగతులు ప్రారంభిస్తాం
- వెలుగొండ పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జిల్లా ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డి
- కూటమి మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం, వెలుగొండ పూర్తి చేస్తాం
- మార్కాపురం మెడికల్ కళాశాల నిర్మాణం పరిశీలించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





మార్కాపురం, మేజర్‌న్యూస్: నాడు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేసిందని, అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మార్కాపురం రాయవరంలో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేసిందని, అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. మెడిసిన్ విద్యను ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తుందంటూ దీనిపై వైసీపీ ప్రజల్లో తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కాపురంలో మెడికల్ కాలేజ్ పనులు 18.8 శాతం మాత్రమే పూర్తయ్యాయని, కానీ 80 శాతం పూర్తి చేసే ముందు వైసిపి అబద్ధాలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క భవనం కూడా పూర్తి చేయలేదని, మార్కాపురం మెడికల్ కాలేజ్ పూర్తిచేసి 2026 – 2027లో తరగతులు ప్రారంభిస్తామన్నారు. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, అరకు

మిగతా 8లో



## రూ.4 కోట్లతో అదనపు
# డార్మెటరీ నిర్మిస్తాం

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి: మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం వెలుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి మంత్రి పాఠశాల పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ

మిగతా 8లో



# 11న బాపట్లకు డిప్యూటీ సీఎం

### ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11న బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్నిశాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు. మడ అడవుల అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం

మిగతా 8లో



# చట్టాన్ని అతిక్రమిస్తే ఊరుకోం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు వినాయకచవితి ఊరేగింపులో ఆదివారం పోలీసులపై వైసిపి శ్రేణులు చేసిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విధుల్లో ఉన్న పోలీసులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం వెంటనే స్పందించింది. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర పోలీసు అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ హజరత్తయ్య, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తిరుపతిస్వామి, కో ఆప్షన్ సభ్యులు ఐ.మాల్యాద్రి, డబ్ల్యూహెచ్‌సి శ్రీదేవి, ఏఎస్ఐ అహ్మద్‌భాషా, శివరామకృష్ణలు దాడిని తీవ్రంగా ఖండించారు. అనునిత్యం ప్రజల రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే పోలీసులపై ఇలాంటి దాడులు చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులపై దాడి



చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను కోరారు.

### అసలేం జరిగిందంటే...

ఈనెల 7న ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో నగరంలోని శ్రీనగర్ కాలనీ 4వ లైన్‌లో వెన్నపూస వెంకటేశ్వర్ రెడ్డి, 45వ డివిజన్ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు (45వ డివిజన్ కార్పొరేటర్ భర్త) ఆధ్వర్యంలో పట్టణంలోని ఫ్లైఓవర్ దగ్గరకు వినాయకచవితి ఊరేగింపులో భాగంగా వచ్చారు. కర్నూలు ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ విధులను ఎస్సై డి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ జి.రవికుమార్‌లు అధిక సౌండ్‌తో వస్తున్న డీజే స్పీకర్ బాక్సులను కర్నూల్ ఫ్లైఓవర్ దగ్గర ఆపారు. అధిక ధ్వని లేకుండా వినాయకుని ఊరేగింపు జరుపుకోమని ట్రాఫిక్ సిబ్బంది

మిగతా 8లో

- ఒంగోలు పోలీసులపై వైసిపి శ్రేణుల దాడి అమానుషం
- ఇన్‌ఛార్జి చుండూరి రవి ఓవరాక్షన్‌పై పోలీసులు సీరియస్
- పోలీసులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- లా అండ్ ఆర్డర్‌కు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవు
- మీడియాతో రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం హెచ్చరిక




# నిజాంపట్నంలో రైతులకు యూరియా పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చెందే దిశగా మన కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కొరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడ జరిగిందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ లు తెలియజేశారు. ఈ మేరకు నిజాంపట్నం రైతు సేవా కేంద్రం ద్వారా మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు ఆధ్వర్యంలో సోమవారం నిజాంపట్నం మూడవ సచివాలయంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో రైతులు వాతావరణం అనుకూలతను బట్టి విడతల వారీగా పంటలు వేసుకునే వారిని అందుచేత యూరియా రైతులందరికీ అందిం దన్నారు. ఈ సంవత్సరం వ్యవసాయ తరుణంలో వర్షాలు సమృద్ధిగా పడటం వలన మరియు కాల్వలకు సాగునీరు





రావటంతో రైతులందరూ ఒకేసారి నాట్లు వేయడతో యూరియా మొదట్లో కొంచెం ఇబ్బందికరంగా ఉండటం అయినప్పటికీ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పై అధికారులతో మాట్లాడి మండలానికి యూరియా కొరత లేకుండా విడుదల వారీగా అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని రైతులకు యూరియా అందించడంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు మరకా శ్రీనివాసరావు, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబు, డైరెక్టర్ కన్నా మీరయ్య, ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి, మోపిదేవి శ్రీనివాసరావు, మెరైన్ బోట్లు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, కన్నా శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, రైతులు, రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేశారు.



## అవార్డు పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం

భట్టిప్రోలు,మెజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన భట్టిప్రోలు మండలం వెల్లటూరు(ఎల్ ఈ)పాఠశాల ఉపాధ్యాయిని ఓలేటి రోజా రమణి అభినందన సభ నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు అధ్యక్షత వహించగా స్థానిక జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి,మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్,నీలా దేవరాజు ఇన్చార్జ్ ఎంపీడీవో ఈ విజయ్,వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అరుణకుమారీ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వక్తలు రోజా రమణి విద్యాపరమైన కృషిని అభినందిస్తూ ఘనంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమం లో పలువురు మండల ఉపాధ్యాయులు ఆఫీస్ సిబ్బంది తమ అభినందనలు రోజా రమణి ని అభినందించారు.

## సిపిఎస్ ఉద్యోగులకు డిఏ ఎరియర్స్ వెంటనే ప్రభుత్వం జమ చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏపీ సెక్రటేరియట్ సిపిఎస్ ఉద్యోగులకు మొదటి విడత డి ఏ అరియర్స్ బకాయిలు సోమవారం క్రెడిట్ అయ్యాయనీ, ప్రభుత్వం న్యాయంగా సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన డి ఎ ఏరియర్స్ జాప్యం చేయడం తగదని వెంటనే జమ చేయాలని ఏపీ సీపీఎస్సీఏ బాపట్ల జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సిపిఎస్ ఉద్యోగులు ఇన్కమ్ టాక్స్ కూడా 2018లో చెల్లించడం జరిగిందని ఇప్పటికి కూడా జమ కాకపోవడం చాలా దారుణ మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి వెంటనే విడుదల చేయాలని మురళీమోహన్ కోరారు.



## బత్తుల అనిల్‌కు కరణం వెంకటేష్ శుభాకాంక్షలు

చీరాల, మేజర్‌న్యూస్: విజయవాడ పాయకపురంలో జరిగిన 14వ రాష్ట్ర కృష్ణబలిజ సంఘ నూతన కమిటీ ఎన్నికలల్లో రాష్ట్ర కృష్ణబలిజ సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చీరాల మున్సిపాలిటీ 29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్ నియమించబడ్డాడు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన బత్తుల అనిల్ కుమార్ కు చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ బలిజ సంఘం అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## జయరామిరెడ్డి భౌతికకాయానికి కృష్ణకిషోర్ ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని చట్టిరెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కామిరెడ్డి జయరామిరెడ్డి (62) మృతి పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి విచారణ వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితో పాటు టిడిపి నాయకులు బోయిలపల్లి కిషోర్, మండ్ల శ్రీనివాసులు, రాబర్ట్, రంగారెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

## యూరియా కొరత నామమాత్రమే: తహసీల్దార్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రైతులెవ్వరు యూరియా ఎరువు కొరకు ఆందోళన చెందనవసరం లేదని భట్టిప్రోలు మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, యూరియా కొరత నామమా త్రమేనని,ఈ కొరతను అధిగమించడానికి ఇటీవల మండలంలోని పెదపులివర్రు, అక్కివా రిపాలెం, గ్రామాలలో మరియు శనివారం ఐలవరం గ్రామంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. భట్టిప్రోలు ,సూరేపల్లి తదితర గ్రామాలలో 20 టన్నుల చొప్పున జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేర యూరి యాను దిగుమతి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఎనిమిది వందల ఎనభై టన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవసరాన్ని బట్టి జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరచడం జరిగిందని మరో రెండు మూడు రోజుల్లో యూ రియా సరఫరా జరుగుతు ందన్నారు. భట్టిప్రో లు మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మండలం లో నేడు వెల్లటూరు, భట్టిప్రోలు ఎరువుల దుకాణాలలో ప్రభుత్వం రూపొందించిన రేట్ల ప్రకారం యూరియాను రైతులకు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .ప్రతి ఒక్క రైతుకు రెండు కట్టల యూరియా చొప్పున అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శాంత లక్ష్మి,భట్టిప్రోలు ఎస్ఐఎం శివయ్య, వ్యవ సాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి యువనేత కార్తీక్ కుమార్తె జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు సిఎస్ పురం గ్రామపంచాయతీ వార్డుమెంబర్ యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు కుమార్తె చిరంజీవి వేదాన్సీ జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని యస్సీకాలనీ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు,స్థానిక యస్సీకాలనీ ప్రజలు, అభిమానుల హర్షధ్వానాల మధ్య చిన్నారి వేదాన్సీ పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు అభిమానులు స్థానికులు చిన్నారి వేదాన్సీని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మన్నే పల్లి కార్తీక్ కుటుంబసభ్యులు, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, మన్నేపల్లి సురేష్, బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొం డయ్య, మిలు ్లశ్రీను, బోయిన మాలకొండయ్య, యస్.పీరయ్య నాయుడు, బి.వెంకటరామయ్య, బి.మహేంద్ర, బి.రవి, జివియస్ స్థానిక అభిమానులు ఉన్నారు.

## పేద కుటుంబానికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతి సోమవారంలో భాగంగా, కర్లపాలెంలో దిబ్బ మీద, మంచానికి పరిమితం అయిన దివ్యాంగుడి కుటుంబానికి, 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత, అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన నారాయణరాజు, మంతెన అంజి రాజు, మంతెన హర్షవర్ధన్ రాజు, మంతెన నాగ వర్మ, తూనుగుంట్ల రామ్మోహన్ రావు , పెనుమత్స దేవేందర్ రాజు పాల్గొన్నారు



## టిడిపి నాయకులకు సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఇటీవల మండల టిడిపి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన బొబ్బూరి రమేష్, గత ఆరు సంవత్సరాలుగా మండలంలో టిడిపి అభివృద్ధికి విశేష కృషి చేసిన మండల టిడిపి మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రిలను మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో కార్య కర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసి టిడిపి మరింత అభివృద్ధి చేయడానికి కృషిచేయాల ని తెలిపి బొమ్మనబోయిన వెంగయ్య, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రిలకు శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పెదగోగులపల్లె పంచాయతీ టిడిపి నాయకులు, మండలానికి చెందిన పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ మెటీరియల్ పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్ నందు చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష వ్రాయడానికి అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులు నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ బాషా ద్వారా సోమవారం విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు గౌస్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలల్లో పాల్గొని విజయాన్ని సాధించాలని ఆశించాలి. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకు కృషి చెయ్యాలని, క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యార్థులు ముందుకు సాగా లని, పాఠశాల స్థాయి నుంచి ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నారాయణ, లక్ష్మయ్య, లీలావతి, అరుణ, వెంకటే శ్వర్లు, తదితరులు పాల్గొని దాత పిచ్చయ్యను అభినందించారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు**
**పంగులూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా**

పంగులూరు, మేజర్ న్యూస్: రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయకుండా, చేసిన వాటికి కూడా ఇంతవరకు డబ్బులు ఇవ్వకుండా బర్లీ పొగాకు రైతులతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడు కుంటుందని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయ కులు నాగబోయిన రంగారావు విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన బర్లీ పొగాకు కొను గోలులో ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడు తుందని, రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పంగులూరు తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు వద్దకు జనవరిలో వచ్చిన పొగాకును ఇంతవరకు అమ్ముకో లేని పరి స్థితుల్లో రైతులు ఉన్నారన్నారు. పంగులూరు మార్కెట్ యార్డులో మూడు నెలల క్రితం బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, గోడౌన్ల పేరుతో ఇప్పటికీ తూర్పు కొప్పెరపాడు, అద్దంకి, పొదిలి ,ప్రాంతాలకు పొగాకు కొనుగోలు కేంద్రాలను మార్చారని ఇప్పుడు పల్నాడు జిల్లా



పిడుగురాళ్లలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని పొగాకు అక్కడకు తీసుకురమ్మంటున్నార న్నారు. దీనివలన రైతుకు రవాణా చార్జీలతో పాటు, మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుందని రంగారావు చెప్పారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు వస్తాయని చెప్పిన అధికారుల మాటలు ఆచరణలో అమలు కాలేదు అన్నారు. వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీరక రైతులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతులకు రావలసిన డబ్బులను విడుదల చేయాలని ప్రభు త్వాన్ని రంగారావు డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో, నాణ్యత పేరుతో ఎక్కువ శాతం పొగాకు చెక్కులను వెనక్కి తిప్పి పంపుతున్నారని, దీనివలన ఇప్పటికీ రైతుల దగ్గర 30 శాతం పొగాకు ఉందని రైతుసంఘం జిల్లా కార్యదర్శి తలుపనేని రామారావు అన్నారు. అనంతరం తాసిల్దార్ పి.సింగారావుకు వినతిపత్రం అందజేశారు. పొగాకు రైతుల సమస్య లను ఉన్నతాధికారులకు నివేదిస్తానని తాసిల్దార్ సింగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మాజీ అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు, రైతులు నాయపాము ప్రభాకర్, మద్దినేని సురేష్, మూల విశాల సిద్ధిరామయ్య, రావూరి ఆంజనే యులు, రామచంద్ర రాజు, రోశయ్య, కోటయ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## చాకిచర్ల గ్రామంలో రైతులకు శిక్షణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి యు.గీతా కుమారి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వేసవిలో లోతు దుక్కులు, సమస్యత్మాక భూములు బాగుచేసుకొనుట, భూసార పరీక్షలు వాటి ఆవశ్యకత, పచ్చి రొట్టె ఎరువుల వినియోగం, వరిలో విత్తనశుద్ధి, వరి నారుమడి యాజమాన్యం, వరిలో ఎరువులు యాజమాన్యం వరిలో కలుపు యాజమాన్యం, వరిలో జీవన ఎరువుల వాడకము గు రించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి విజయకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు స్వర్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జె.భారతి ఉపా ధ్యాయ దినోత్సవం సంద ర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మెమొంటో, ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా అవార్డు గ్రహీత భారతిని సోమవారం మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని మెయిన్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీత జె.భారతి, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు జి.చెన్నకేశవులు, ఉపాధ్యాయులు ఏ.శోభారాణి, రమేష్, సుబ్బారాయుడు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## పెండింగ్ జీతాలు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో స్కూల్స్ స్వీపర్ లకు నాలుగు నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లిం చాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళికి సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా నాయకులు కె.శరత్ మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో గత 20 సంవ త్సరాలగా కంటెన్జెన్సీ స్కూల్స్ స్వీపర్లగా ప్రభుత్వ పాఠశాలను ప్రాంగణాలను పరిశుభ్రపరుస్తూ పరిశు భ్రంగా ఉంచుతున్నటువంటి కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడు తున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉన్నదన్నారు. ఈ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు లాంటి ప్రయోజనాలు ఏమీ లేవని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి కాంట్రాక్ట్ లేదా ఔట్సోర్సింగ్ కార్మికులుగా చేర్చి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నల్లమోతు చిన్ని, కార్మికులు నాగలక్ష్మి, సుబ్బరావమ్మ, లిథియా తదితరులు పాల్గొన్నారు.

## కన్వీనర్‌గా శీలం ఆదినారాయణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సిఐటియు చీమకుర్తి మండల 6వ మహాసభలు దార్‌చుర్ రామిరెడ్డి భవనం లో జరిగినవి ఈ సందర్భంగా మండల కన్వినింగ్ కమిటీ 20మందిని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా శీలం ఆదినారాయణ కమిటీసభ్యులు బొజ్జా వీరాం జనేయులు పల్లాపల్లి ఆంజనేయులు, బొడ్డు ఓబులేసు, తాళ్లూరి శ్రీను, నుగ్గు శ్రీను, ఇట్టా నాగయ్య, పాడిబండ్ల పద్మ, పాలేటి ఏడుకొండలు,ఎం మాధవి విజయ,కె శారద ఏ.నాగమణి, డి.రమాదేవి, పి.పద్మశ్రీ, బి ఆంజనేయులు డి వాలేశ్వరావు,కనకరాజు, కె.శంకరు, కే కోటేశ్వరరావు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈసందర్భంగా గ్రానైట్ క్వారీలో ప్రమాదాల నివారణ కు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, గ్రానైట్ కార్మి కుల వేతనాలు పెంచాలని, స్కీం వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని,వర్కర్స్ అందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలని ముఠా, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని కాంట్రాక్ట్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని మహాసభ డిమాండ్ చేసింది.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర వదన్ మధ్యాహ్నం భోజనాన్ని సందర్శించారు. తొలుత పాఠశాలలో మెనూ ప్రకారం వంటకాలు చేపడు తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులను వంటకాలు ఏ విధంగా ఉన్నాయి, కడుపు నిండగా భోజనం పెడుతున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఆ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పి.సుధాకర్‌రావు పాల్గొన్నారు.

## యూరియాను పూర్తిస్థాయిలో సబ్సిడీపై అందించాలి

**ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్**




ఒంగోలు, మేజర్‌న్యూస్: రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూరియా కొరతను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద యూరియా కృత్రిమ కొరతను నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తుందన్నారు. రైతులకు యూరియాను అందించటంలో పూర్తిస్థాయిలో విఫలమైంద న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, సిపిఐ నాయకులు నల్లూరి మురళి, ఎస్‌డి సర్దార్, ఎం. విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ముత్తన అంజయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, నూనె మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత బొల్లాకు బలిజపాలెం శుభాభినందనలు



పామూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆశీస్సులతో పామూరు మండల టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లా నరసింహారావును బలిజపాలెం గ్రామ టీడీపీ, జనసేన నాయకులు పామూరు లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో ఘన సత్కారం చేశారు. బలిజపాలెం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రేగలగడ్డ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షులు గోగిశెట్టి రమేష్, నున్న కమల్ హాసన్, నున్న మహేంద్ర, ఉమ్మడిశెట్టి ప్రసాద్, రేగలగడ్డ గోపి, ఒంటెల శ్రీను, దూది మహేష్, సాదు విరాట్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



## రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందించాలని వినతి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందించాలని రైతు నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శాస్త్రాలు కార్యాలయంలో ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల పూర్తిస్థాయిలో ఎరువులు అందించాలని డిమాండ్ వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దర్శి టంగుటూరు ప్రభాకర్ మహిళా సంఘ నాయకురాలు టి.సుశీల, హేతువాద సంఘ నాయకులు ఎంకే బేగ్, ఏం.రావు పాల్గొన్నారు.

## స్వామి మిత్రా సర్వేను వేగవంతం చేపట్టాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్వామి మిత్ర సర్వేను వేగవంతం చేపట్టాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహా రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో పంచాయతీని పరిధిలో జరుగుతున్న స్వామిమిత్ర సర్వేను సందర్శించారు. సర్వేను వేగవంతం చేయుటకు సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**
E-Procurement Tender Notice No. 868 to 872/2025-26, Dt. 08-09-2025

| | | | |
|---|---|---|---|
| | | | 868 to 872/2025-26 |
| 1. | Number of Works | : | 5 |
| 2. | Total value of works | : | Rs. 559.80 Lakhs |
| 3. | Download Start Time | : | 09.09.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | : | 16.09.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph : 9849906600
Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య
www.suryaa.com


# బీచ్ ఫెస్టివల్‌కు దేశస్థాయిలో గుర్తింపు రావాలి

- సూర్యలంక మరో గోవాగా అభివృద్ధి చెందాలి




సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్‌కు భద్రత ఏర్పాట్ల నిమిత్తం నాలుగు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు నియమించాలని చెప్పారు. ఒక రోజుకి కనీసం 80 వేల నుంచి లక్షమంది వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున, పర్యాటకుల సంఖ్యకు తగినట్టుగా సరిపడా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల కొరకు హెలి రైడ్స్, పారా గ్లైడింగ్, కయాకింగ్, పారాసైలెంగ్, ఫోర్ వీలర్స్ రైడ్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన, జెయింట్ వీల్, డ్రాగన్ ట్రైన్, రంగులరాట్నం, కొలంబస్, బ్రేక్ డ్యాన్స్, రైడ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు అత్యంత ఆహ్లాదం, సరదాగా, సంతోషంతో గడిపే వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ కు వచ్చే ప్రజలు అధైర్య పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిన ఆహార పదార్థాలు ప్రదర్శన, విక్రయాల కొరకు 100 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. బీచ్ వాలీబాల్, కబాడీ, ఖోఖో, బాక్సింగ్ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులు హాజరవుతారని, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కాల్ సెంటర్, పోలీస్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర బాబు,ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేరాల శివాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి పూజలు

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పేరాల శివాలయంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య శాస్త్రోక్తంగా అర్చక స్వాములు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులను పలకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కౌన్సిలర్ గోలి జగదీష్, ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు శుభదిన్ భోజనం పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజనం నాణ్యతను రుచిని శుభదిన్ సందర్భంగా సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంపై ప్రత్యేకదృష్టి పెట్టి పాఠశాలలో మౌళికవసతులు విద్యార్థులకు అవసరమైన విద్యామెటీరియల్ సకాలంలో అందించి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మేలిరకం సన్నబియ్యంతో మధ్యాహ్నా భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు ఏ.రామ కృష్ణంరాజు తనతండ్రి అట్లూరివెంకట్రాజు (మునసబు) వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, ఏఎంసి డైరెక్టర్ బి.వెంకటరమణ, నాయకులు ఏ.రామకృష్ణంరాజు, కె.యేసురత్నం, బండారు వెంకటరా మయ్య, పఠాన్ ఖాజా, మహబూబ్ బాషా, కోట గిరి ప్రసాద్, డి.నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యత కలిగి ఉండాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులందరికీ అధునాతన రేషన్‌కార్డులు: జెసి జి.గంగాధర్ గౌడ్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు అందజేయాలని ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ ఈపాస్ మిషన్‌ను రైస్ డీలర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 4,71,382 మంది లబ్ధిదారులకు కొత్త అధునాతన రైస్ కార్డులను అందజేయుటకు 1123 ఈపాస్ మిషన్లు సరఫరా చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఈపాస్ మిషన్ల ద్వారా ఈనెల 15వ తేదీ నుండి అధునాతన రైస్ కార్డులను సిబ్బంది లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఈ కేవైసీ అనంతరం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అధునాతన రైస్ కార్డులు అందజేయుటలో ప్రజా ప్రతినిధుల సహకారం పొందాలని ఆయన పౌర సరఫరా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జమిర్ బాషా, వారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షులకు శుభాకాంక్షలు: సొసైటీ చైర్మన్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి రథసారథి బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసియస్)చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీ టిడిపి నాయకులతో కలిసి బొబ్బూరి రమేష్, వెంకటాద్రిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి అభివృద్ధిలో సేవలు అందించిన ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు వస్తుందని అందుకు నిదర్శనం రమేష్, వెంకటాద్రి అధ్యక్షులుగా నియమితులు కావడం అని అదేవిధంగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మండలంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం అభివృద్ధి అదేవిధంగా టిడిపి కార్యక్రమాలపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి పార్టీని బలోపేతం చేయాలని వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, ఇండ్ల లక్ష్మణ్, బొర్రాజు నారాయణ(రష్యా), షేక్ ఖాజావలి, ఇండ్ల శ్రీను, షేక్ చాంద్ బాషా, రాజశేఖర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పర్చూరు నియోజకవర్గానికి మరో రెండు రాష్ట్ర పదవులు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గానికి మరో రెండు రాష్ట్ర పదవులులి ఎపీఆర్డీసీ, నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియామకం ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు పర్చూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు రాష్ట్ర కార్పొరేషన్లలో రెండు డైరెక్టర్ నామినేటెడ్ పోస్టులు వరించాయి. ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పర్చూరు మండలానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావు, నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా కారంచేడు మండలానికి చెందిన షేక్ హుస్సేన్ నియమితులయ్యారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన ఇద్దరు నేతలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ గా సిఫార్సు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ అను సందీప్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామపంచాయతీ నందు సోమవారం ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు అధ్యక్షతన స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ దార్ల అను సందీప్ పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో నీటి నిల్వలు ఎక్కువగా ఉండకుండా తగిన జాగ్రత్తలు చూసుకునే విధంగా ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో తిరిగి అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు చోకిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గ్రామాల్లో పేడ దిబ్బలు ఊరికి దూరంగా ఉంచే విధంగా ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం క్లోరినేషన్ చేయడం జరిగింది. మెడికల్ క్యాంప్స్ కూడా కండక్ట్ చేయడం జరిగింది. ఆర్ఎంపి డాక్టర్స్‌తో జ్వరాల గురించి చర్చించి తక్షణ చర్యలు గైకొనుట జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, మెడికల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కలెక్టర్ వెంకటమురళి అభినందనలు



బాపట్ల, మేజర్‌న్యూస్: తిరుపతి లో జరిగిన రాష్ట్ర స్థాయి నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా బాపట్ల జిల్లాకు చెందిన బాల బాలికలు (జె.పంగు లూరు) ప్రతిభ కనబరిచి ఖోఖోలో గోల్డ్ మెడల్, మరో విభాగం వెయిట్ లిఫ్టింగ్ పురుషుల భాగంలో గోల్డ్, సిల్వర్ పతకాలను కైవసం చేసుకున్నారు. వీటితో పాటు అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో రెండో స్థానం సిల్వర్ మెడల్, జోనల్ విభాగంలో బాక్సింగ్ విభాగంలో 3 గోల్డ్, బాలుర విభాగంలో 1గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సంద ర్భంగా ప్రతిభ కనబర్చిన క్రీడాకారు లను బాపట్ల కలెక్టరెట్‌లో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అభినందనలు తెలిపి కలెక్టర్ చేతుల మీదుగా నగదు మెడల్స్ క్రీడాకారులు అందుకున్నారు. భవిష్యత్ లో కూడా మరిన్నీ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ భాగస్వామ్యం కావాలి

## ఏకేయూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశ నిర్మాణంలోనూ, వికసిత్ భారత్ -2047 ఏర్పాటు లోనూ జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కీలక భూమిక పోషించాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సోమవారం ఆయన రిజిస్ట్రార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అభినందించారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యం కాపాడటం లో ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, రక్త దాన శిబిరాలు, సోషల్ అవేర్నెస్ క్యాంపులు, జాతీయ సమైక్యత దినోత్సవాలతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. ప్రస్తుతం ఏ.కే.యూ పరిధిలో 58 యూనిట్లు ఉన్నాయని, మరో 60యూనిట్లు త్వరలో అందుబాటులోకి రానున్నా యని డాక్టర్ హర్షప్రీతం దేవ్‌కుమార్ వి,సి, రిజిస్ట్రార్‌లకు వివరించారు.అంతే కాకుండా ఎన్ఎస్ఎస్ సర్టిఫికేట్లు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ తెదేపా అధ్యక్షులు ఫిరోజ్‌కు అభినందనలు వెల్లువ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ టీడీపి అధ్యక్షునిగా నియమితులైన షేక్ ఫిరోజ్‌కు జనసేన, టీడీపి నేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, జనసేన నాయకులు, జాతీయ వాసవి సత్రాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, పట్టణ మైనారిటీ సెల్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్‌లు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. టీడీపి నాయకులు షేక్ మునీర్, షేక్ నాగూర్, జనసేన నాయకులు నున్నా శ్రీనివాస్ నాయుడు, రాచపూడి వెంకటేశ్వర్లు, ఆంజినాయుడు ,బ్రహ్మారెడ్డి, సతీష్, బాషా, వంశీ ఉన్నారు.



# జిల్లా పోలీసు 'మీకోసం'కు 49 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 49 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసు కుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరి స్తామని భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తూ బాధితులకు త్వరితన్యాయం అందిం చడం కొనసాగుతుంది. ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగా రావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిని కలసిన మాధవప్రసాద్



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిని నారా యణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధ వప్రసాద్ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఆదివారం విజయవాడలోని కార్పో రేషన్ కార్యాలయంలో పట్టాభిని మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జునతో కలిసిన మాధవప్రసాద్ నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి దేవస్థానం పరిసరాల్లో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం విజయ వంతంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వచ్చి నారాయణస్వామిని దర్శించుకోవాలని పట్టాభిని మాధవప్రసాద్ కోరారు.

# ఇద్దరు దొంగలు అరెస్టు

## నాలుగు బైక్‌లు, రూ.7060 నగదు స్వాధీనం
## మీడియాతో ఒంగోలు సిసిఎస్ సిఐ జగధీష్






ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవాలయాల తాళ్ళాలు పగులగొట్టి దొంగతనాలు, మోటార్ సైకిళ్ళు దొంగలించే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఒంగోలు సిసిఎస్ సిఐ జగధీష్ తెలియజేశారు. సోమవారం స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధిం చిన పూర్తి వివరాలను తెలియజేశారు. నాలుగు మోటార్ సైకిళ్ళు, చిల్లర నాణ్యాలు, నోట్లు కలిపి మొత్తం రూ 7060 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముద్దా యిలు పసుమర్తి లక్ష్మినారాయణ(31) చెరుకుపల్లి గ్రామం, పామూరు మండలం, పులి అంజి రెడ్డి (40) దొండపాడు గ్రామం నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లావాసులుగా గుర్తించారు. ఇద్దరు కలిసి దొంగతనాలు చేసుకుంటూ అలా వచ్చిన డబ్బులతో జేల్సాలకు అలవాటు పడుతూ, గతంలో వీరిద్దరు ప్రకాశం జిల్లాలోని కనిగిరి, పామూరు, సిఎస్ పురం, పుల్లలచెరువు, పొదిలి, ఒంగోలు టుటౌన్, ఒంగోలు తాలూకా, త్రిపురాంతకం, దర్శి, టంగుటూరు, మద్దిపాడు, పల్నాడు జిల్లాలోని రొంపిచెర్ల, పిడుగురాళ్ళ, వినుకొండ, నరసరావుపేట వన్ టౌన్ టు టౌన్, ఎన్టీఆర్ కమీషనరెట్‌లో సత్యనారాయణపురం పి.ఎస్, గుంటూరు జిల్లాలోని అరాండల్ పేట, తాడేపల్లి, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని ఉలవపాడు మరియు కర్నూల్ జీఆర్‌పి పి.ఎస్ నందు పలు పోలీస్ స్టేషన్స్ ఏరియాలల్లో పలు దొంగతనం కేసుల్లో అరెస్ట్ అయి ఉన్నారు. రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసుకు సంబంధించి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి టెక్నికల్, నాన్ టెక్నికల్ ఆధారాలతో సోమవారం ఉదయం 11గంటలకు తాళ్లూరు మండలం, గుంటిగంగా గుడి వద్ద, వడియ రాజులసత్రం దగ్గర అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నగదు, మోటర్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను అరెస్టు చేయటలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఒంగోలు సిసిఎస్ సిఐ ఎస్. జగధీష్, తాళ్ళూరు ఎస్ఐ ఎస్.మల్లిఖార్జునరావు, ఏఎస్ఐ జీ. మోహన్‌రావు, ఒంగోలు సిసిఎస్ సిబ్బంది ఎస్ఐ వి. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ టి.బాలం జనేయులు, కానిస్టేబుల్స్ కె.రవి, సిహెచ్ అంజిబాబు, పి.రఘులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.




# ఘనంగా వరల్డ్ ఫిజియోథెరపీ డే వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ఫిజియో థెరపిస్టుల సంఘం ఆధ్వర్యంలో వరల్డ్ ఫిజియో థెరపీ డే ఒంగోలులో ఘనంగా జరిగింది. ఉదయం 7.30 గంటలకు చర్చి సెంటర్ నుండి డాక్టర్ పి.ఆనంద్ డి.ఎస్.ఏ మినీ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథులు ర్యాలీని ప్రారంభించి సమాజం లో ఫిజియో థెరపీ ప్రాము ఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం కేక్ కట్టింగ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. రిమ్స్, హాల్ నెం.111లో నిర్వహించిన సిఎంఈ కార్యక్రమంలో నిపు ణులు ఫిజియో థెరపీ రంగంలో తాజా పరిణామాలు, ఎదురయ్యే సవాళ్లు, సమాజానికి ఫిజియో థెరపిస్టులు అందించే విశేషమైన సేవల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫిజియో థెరపీ, ఆర్వీఆర్ కాజ్ ఆఫ్ ఫిజియో థెరపీ విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని, ర్యాలీకి ప్రత్యేక ఆక ర్షణగా నిలిచారు. ముఖ్యఅతిథులు వెంకటే శ్వర్లు, డా.ఎన్.కిరణ్, కళాశాల ప్రతినిధి, డైరెక్టర్ సుబ్బలక్ష్మి, సంజీవ్ రెడ్డి, నిర్వాహకులు (ఆర్గనైజింగ్ కమిటీ) డా.అయ్యప్ప డా.కె.ఆంజనేయ కుమార్ డా.కె.శ్రీకాంత్, డా.చంద్ర శేఖర్ డా.టి.సుధా కర్, డా.రాజ్ కుమార్, డా.పి.ఏడుకొండలు, డా.సాయి ఫణేంద్ర, నిర్వాహకులు ఈ వేడుక విజయవంతం చేసేందుకు సహకరించిన వారు, హాజరైన విద్యార్థులు, ఫిజియో థెరపిస్టులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పరిహారం కోసం పవర్ గ్రిడ్‌పై నాయకుల ఫిర్యాదు



కొమరోలు, మేజర్‌న్యూస్: పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రైతులకు పరిహారం చెల్లించకుండా అనుమతి ఇవ్వకుండానే ట్రాన్స్మిషన్ టవర్లకు సిద్ధపడ్డారని వాటిని వెంటనే ఆపి సంబంధిత రైతులకు న్యాయం చేయాలంటూ సోమవారం తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మికి స్థానిక తెదేపా నాయకులు బి.వెంకటేశ్వర్లు, బి.తిరుమల్ రెడ్డిలు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ 765 కేవీ కర్నూల్ 3 పీఎస్ నుండి చిలకలూరిపేట డబుల్ సర్క్యూట్ ట్రాన్స్మిషన్ లైన్ టవర్స్ నిమిత్తం మండల పరిధిలోని తాటిచెర్ల, దద్దవాడ, నల్లగుంట్ల, జిమరాయిపల్లి, కొమరోలు, పుల్లారెడ్డిపల్లి, రెడ్డిచర్ల, అల్లినగరం, ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన పట్టా భూములు, ప్రభుత్వ భూములు సుమారు 71టవర్‌లు ఏర్పాటు చేయడానికి సిద్ధమై దాదాపు పనులు చేపట్టడం జరిగిందని, కానీ ఆ టవర్స్ ఏఏ సర్వే నెంబర్లు ఏర్పాటు చేయ తలపెట్టారు, సంబంధిత రైతులకు సమాచారం ఇవ్వకుండా, అనుమతి తీసుకొని పరిహారం చెల్లించకుండానే, పనులు చేపడుతున్నట్లు తెలిసిందని, వెంటనే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సంబంధించిన పనులను ఆపేసి రైతు బాధితులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. స్పందించిన స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి వెంటనే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సంబంధించిన అధికారులను పిలిపించి, వెంటనే సంబంధిత రైతు బాధితులకు న్యాయం చేసే విధంగా పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే పై అధికారులకు తెలియజేసి పనులు ఆపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సూచించారు.

## దళితవాడపై దాడి చేసిన దండగలను అరెస్ట్ చేయాలి : షేక్ జిలాని



చీరాల, మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా కైకలూరు మండలం దానవాడగూడెంలో దళిత వాడపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. సోమవారం చీరాల మండల తహసీల్దారు కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సుశీలమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై వసంతాలు దాటినప్పటికీ నేటికీ దేశంలో ఏదో ఒక మూల దళిత వాడలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. గీతలో శ్రీ కృష్ణుడు సర్వేజనా సుఖినోభవంతు అని చెప్తే దేశంలో మాత్రం కులం పేరిట మతం పేరుతో ఆర్థిక రాజకీయ బలవంతులు బడుగు బలహీనర్గాల ప్రజలపై దాడులు చేస్తున్నారన్నారు. పాలకులు ఇప్పటికైనా ఇటువంటి దాడులను సమర్థవంతంగా అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అబ్దుల్ ఖాదర్,రహీం, కరీముల్లా, బాలు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌నగర్ గణేష్‌ని లడ్డు రూ.77,777లు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాంనగర్ 1వ లైన్లో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద వినాయకుని లడ్డు వేలం పాటలో భక్తుడు చల్లా వెంకట్రావు రూ.77,777లకు దక్కించుకున్నారు. వినాయకుని లడ్డును వేలంపాటలు దక్కించు కున్న భక్తుడు చల్ల వెంకట్రావును వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలంపాటలో వినాయకుని లడ్డుతో పాటుగా ఇంటి వరకు మేళ తాళాలతో డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గణేష్ నిమర్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# చింతగుంట్ల జీవన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం మంజూరు: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత నేత నీలం నాగేంద్రరావు కృషితో ఎట్టకేలకు కోర్టు చిక్కు ముడులు ఉన్న చింతగుంట్ల జీవన్ భార్యకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరు చేశారు. 2020వ సంవత్సరం జనవరి 21వ తేదీన పేర్లమెట్టలో జీవన్ అనే దళితుడిని చంపి అగ్రకుల రెడ్డి హంతకముట శవాన్ని మాయం చేశారు. భార్య జ్యోతి ఫిర్యాదుతో అనుమానస్పద మృతిగా ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. తరువాత మరలా శవం జీవన్ ఇంటి ప్రక్కన ప్రత్యక్షమైంది. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పోలీసులు ప్రాథమిక దశలోనే శవ పంచినామాలో కూడా హంతకు ముఠా పేర్లు రాయనివ్వలేదు. ఈ విషయం దళిత నేత నీలం నాగేంద్రరావుకు బాధితుని బంధువులు ఫిర్యాదు చేశారు. శవాన్ని గుర్తుపట్ట టానికి కూడా ఆనవాళ్లు లేకుండా ముఖంపై యాసిడ్ పోశారు. అంతట నీలం నాగేంద్ర స్పందించి హాస్పటల్లో ఉన్న శవాన్ని పరిశీలించారు. తమ కులానికి చెందిన యువతితో అక్రమ సంబంధం ఉన్నదని అనుమానంతో పేర్లమెట్ట రెడ్డి హంతక ముఠా చింతగుంట్ల జీవన్‌ను చంపి ప్రమాదవశాత్తు మరణంగా చిత్రీకరించారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైతే పోలీసులు అగ్రకుల హంతకులను అరెస్టు చేయకుండా హంతకులు ఎవరో తెలియదని కేసును అండ్ డిటెక్టెడ్ చేస్తే ఎస్సీ ఎస్టీ చట్ట ప్రకారం బాధిత కుటుంబానికి రిలీఫ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా చింతకుంట్ల జీవన్ భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం, రిలీఫ్ రూ 825000 ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ మంజూరు చేశారు. ఇంతలో తమ కుమారుడు చింతగుంట్ల జీవన్ హత్య కేసును సిబిసిఐడితో విచారణ జరిపించాలని, అంత వరకు భార్య జ్యోతికి బెనిఫిట్స్ ఇవ్వవద్దని జీవన్ తల్లి లుదియమ్మ హైకోర్టులో కేసు వేశారు. అంతట కోర్టు కేసుతో జీవన్ రిలీఫ్ ఫైల్ ఆగిపోయినది. మరలా ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్‌తో కౌంటర్ పిటిషన్ వేయించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కలిసి హైకోర్టులో విచారణ ఆలస్యం అవుతున్నది కాబట్టి అతని భార్య జీవనోపాధి కోసం మొదట ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అంతట జిల్లాకలెక్టర్ హైకోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ చింతకుంట్ల జీవన్ భార్య జ్యోతికి కార్మిక శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం మంజూరు చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో దళిత నేత నీలం సమక్షంలో ఉద్యోగ నియామక పత్రాన్ని జీవన్ భార్య జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, కలెక్టరేట్ ఏవో రవికుమార్, మెజిస్టీరియల్ సూపర్నెంట్ సాయి, మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య కాకుమాను రవిలు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్ర నగర్ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో సిద్ధం నాగమల్లేశ్వరరావు పర్యవేక్షణలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ అంధకారపు చీకట్లను పారదోలి జీవితాల్లో వెలుగు నింపేది అక్షర జ్ఞానమని, ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుడు సిద్ధం నాగమల్లేశ్వరరావు సహకారాలతో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా చక్కటి పలు చిత్రాలను ప్రదర్శించారు. తెలుగు భాషలో 'ఆ' అక్షరాన్ని అంతర్జాతీయ ఇంగ్లీషు భాషలో 'ఏ' 'బి' అక్షరాన్ని చూపుతూ పూలతో చిత్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులందరి జీవితాల్లో చీకట్లన పారదోలి వెలుగును నింపాలనే సందేశంతో కొవ్వొత్తులను అలంకరించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మనిషి మహోన్న తుడుగా తీర్చిదిద్దేది ఒక్క చదివేనని అని ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరుకు తరలిరండి: అన్నా పిలుపు




పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు మార్కాపురం గడియార స్తంభం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు జరగనున్న అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, వైసీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు అన్నారు. రైతులు వారి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, పంట నష్టపరిహారం అందక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో ఉందని, రైతు కష్టాల్లో ఉంటే యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించి దళారీ లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశం మీద రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం అన్ని ఆర్డీఓ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమంలో రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, రాష్ట్ర అంగన్వాడీ వింగ్ కార్యదర్శి దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నదాత పోరు ధర్నాను విజయవంతం చేయాలి: జెడ్పిటిసి

కనిగిరి, మేజర్‌న్యూస్: రైతులకు యూరియా కొరత, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కనిగిరి ఆర్డీఓ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జడ్పిటీసి సభ్యులు, మండల వైసీపి అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి తెలిపారు. ఎరువుల కొరతతో అన్నదాతలు రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరం గా విఫలమైందన్నారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కనిగిరి రూరల్ 25 పంచాయతీల నుంచి భారీగా రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు, వివిధ విభా గాల అధ్యక్షులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఉపేక్షించం: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుల పూర్వాపరాలను విచారించి, వాస్తవమైనట్లయితే



చట్టపరిధిలో నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పోలీసు అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. అత్తారింటి వేధింపులు, కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు తదితర సమస్యలపై మొత్తం 52 అర్జీలు పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించబడినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు భోజన వసతి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం ఉందన్నారు .మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదని పేర్కొన్నారు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు శ్రీను, మీరా మొహిదీన్, మోహన్ కుమార్, గౌస్, కాసింపీరా, ఈర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎరువులు పంపిణీ

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండల పరిధిలోని గ్రామాల్లో రైతులకు కావలసిన ఎరువులు పూర్తిస్థాయిలో అందించేందుకు ఎరువులు సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలియజేశారు. సోమవారం వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బలిజేపల్లిలో, పెనుమర్రు లో రైతులు కావాల్సిన ఎరువులను అందించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువుల కొరత ఉం దని రైతులు ఆందోళనలో ఉండి ఎరువులను నిల్వ చేస్తున్నారని రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని రైతులు కావాల్సిన అన్ని ఎరువులు సమృద్ధిగా అందించేదుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎరువులు పంపకాన్ని ఏడిఏ లక్ష్మి పర్యవేక్షించారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు దారా నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలంలోని 23 గ్రామపంచాయతీలలో దాదాపు 600 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు వృత్తి చేసుకొని జీవిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇప్పటికీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మీనా మీసాలు లెక్కిస్తుందని



అన్నారు భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలని లేని పక్షంలో భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోన నాగయ్య, గూడూరి కొండయ్య, గోన ఆంధ్రి, కోలా యేసు, గురునాథం, రాములు, ధార బాలసౌరి, గూడూరి జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: పేద వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు.



సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ చొరవతోవివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 14.18 లక్షల రూపాయల చెక్కులను 23 మందిలబ్దిదారులకు అనగాని అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పేదవానికి వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రాణాలను నిలబెట్టడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పేద వర్గాలు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టాభి రామారావు, దేవగిరి రవి,డి. రవిశంకర్, గోలి రామ శేషగిరిరావు, డి. వి. ఎస్. ఆర్ శాస్త్రి, టి. సాయిబాబు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అండగా పందిటి హరీష్


పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చదువు సామగ్రి పంపిణీ జరిగింది. సోమవారం పట్టణ మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులు చదువులో వెనుకబడకూడదన్న దృష్టితో టిడిపి నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యతోనే ప్రతి ఒక్కరి భవిష్యత్ వెలుగులోకి వస్తుందని ఆ దిశగా తాము ఎప్పటికప్పుడు సహాయం చేస్తూనే ఉంటామని హరీష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి మునలయ్య, పెసల నరసింహారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, పానుగంటి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా వైకాపా

పామూరు, మేజర్‌న్యూస్: రైతన్నల ఆవేదనకు అండగా వైఎస్ఆర్‌పి నిలుస్తుందని వైకాపా పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల ప్రకారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే సరఫరా చర్యలు చేపట్టాలని కోరారు. నేడు ఉదయం కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ జరగనుందని తెలిపారు. జగన్



పిలుపు మేరకు అన్నదాతకు అండగా ఈ పోస్టర్ ఆవిష్కరించామన్నారు. యూరియా కోసం రైతులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి మాట్లాడుతూ రైతు భూమి నేల తల్లి వంటివారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో వైకాపా నేతలు గట్ల విజయ భాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గోవిందయ్య, సుభాషిణి పాల్గొన్నారు.



## టిడిపి మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లా నరసింహారావును వగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని కొండారెడ్డిపల్లి, గుమ్మలంపాడు గ్రామాల టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌తో కలిసి సోమవారం పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి పాల డైరీ ఆవరణంలోని బొల్లా క్యాంపు కార్యాలయంలో టిడిపి నేతలు పారా వెంకటేశ్వర్లు, రావి నాగార్జున తదితరులు నరసింహారావుకు పూలదండ వేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## దాస్‌కు నివాళులర్పించిన టిడిపి శ్రేణులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెరలిపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జోగిదాసు మృతిచెందారు. ఆయన మృత దేహానికి టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి దాస్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మద్దిబోయిన బుల్లియ మండల టిడిపి మండల ప్రధాన



కార్యదర్శి షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమ్మరికుంట దాస్ తదితరులు పాల్గొన్నారు.



## త్రిపురనేని గోపిచంద్ జయంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గొప్ప అభ్యుదయవాది హేతువాది శ్రీ త్రిపురనేని గోపిచంద్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రత్తిపాటి సుభాషిణి మాట్లాడుతూ గోపిచంద్ లానే విద్యార్థులు తమకు తాము ప్రతి పనిని గురించి ప్రశ్నించుకుంటూ అంతరంగ శోధనతో ఉన్నత వ్యక్తులుగా ఎదగా లని ఆకాంక్షించారు. తెలుగు ఉపాధ్యాయులు మిన్నెకంటి నాగరాజు గోపిచం ద్ రచనల గురించి వారి వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. కార్యక్రమంలో పిట్టు. మల్లికార్జునరెడ్డి ,బాపూజీ, ఆదంబీ ,సుజాత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అగ్రకులాలపై తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుపై చర్యలు తీసుకోవాలి

రేపల్లె మేజర్‌న్యూస్: అమాయక యానాది కుటుంబాలను ఆసరా చేసుకుని అక్రమంగా అగ్రకులాలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని యానాది మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీను సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ స్థానిక డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి మాట్లాడుతూ రేపల్లె



నియోజకవర్గం లోని రేపల్లె మండలం రాజుల చెరువు గ్రామానికి చెందిన సంబూరు నాగరాజు గ్రామంలో ఉన్న కొంత మంది రైతులు మీద అక్రమ ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించి వారిని బెదిరించి వారి వద్ద నుంచి ఆర్థిక లాభాలు పొందుతున్నారని తద్వారా నిజమైన ఎస్సీ ఎస్టీ కేసులు బలహీనమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘనాయ కులు శ్రీను గున్నం దుర్గారావు మాణిక్యరావు సాంబయ్య అంకమరావు కంతేటి వేణు నక్క వెంకటేశ్వరరావు పాపాయమ్మ విమల సాంబయ్య నక్క అంకమ్మ సిహెచ్ కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం మరమ్మతుల పనులు ప్రారంభమయ్యాయి. చిలకలేరు వాగుపై అప్పటి మార్టూరు ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య ఎత్తిపోతల పథకం నాబార్డు నిధులతో ఏర్పాటు చేశారు. ఆ ఎత్తిపోతల పథకం పరిధిలో సుమారు 750 ఎకరాలు ఆయకట్టు విస్తీర్ణం ఉంది. ఎత్తిపోతల పథకం ప్రారంభమైన నాటి నుంచి సజావుగా సాగుతూ ఉండగా రైతు పంటలు సాగు చేసుకుంటున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్‌ను అపహరించారు. మోటార్లకు మరమ్మతులు, పైప్‌లైన్‌కు లీకేజీలు కాలువలో చిల్లచట్లతో నిండిపోయింది. గతంలో విషయాన్ని వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యను దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలితసాగర్ దంపతుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు. డాక్టర్ లక్ష్మి దంపతులు స్పందించి మరమ్మతులకు అయ్యే ఖర్చును తమ సొంత నిధులతో చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎత్తిపోతల పథకం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. సోమవారం గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం కాలవలో జెసిబి సహాయంతో చిల్లచెట్ల తొలగింపు చేపట్టారు. గ్రామానికి చెందిన రైతులు కాలువ మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్నారు.

## ఎక్కడా ఎరువుల కొరత లేదు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: రైతు ద్రోహి జగన్‌రెడ్డిని గడిచిన ఐదేళ్లలో రైతుల సమస్యలపై పోరాడి పరిష్కరించిన దాఖలాల్లేవని, నేడు లేనిపోని అసత్య ప్రచారాలను కూటమి ప్రభుత్వంపై చేస్తున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరా విషయంలో ఎలాంటి సమస్య లేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. విత్తనాలు, ఎరువులు, నీరు, మద్దతు ధర అన్నింటిని సమయానుకూలంగా రైతులకు అందేలా సీఎం చంద్రబాబు నాయుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విశ్వసించి, దర్శి నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదిస్తే సమస్యను త్వరితగతిన పరిస్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# అర్జీదారుల్లో ఆనందాన్ని నింపాలి

### ప్రతి అర్జీకు శాశ్వత పరిష్కారం చూపాలి

### 'మీకోసం'లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, వరకుమార్, కుమార్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రతి శాఖలో ఆడిట్ టీమ్‌లతో పాటు నోడల్ అధికారిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆడిట్‌లో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. కొన్ని శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించి నోడల్ అధికారుల వివరాలను ఇప్పటి వరకు పంపలేదని, తక్షణమే వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నీ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను ఈపిటిఎస్ వెబ్ సైట్‌లో ప్రతి రోజు అప్ లోడ్ చేయాలని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# రూ.4 కోట్లతో అదనపు డార్మెటరీ నిర్మిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. రూ.143 కోట్లతో గురుకులాలు, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు మరమ్మతులు చేశామని తెలిపారు. సాంత్వన పథకం ద్వారా ఏదైనా అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థి కుటుంబాలకు ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. వెలుగొండ పాఠశాలలో రూ.4 కోట్లతో విద్యార్థుల కోసం అదనపు డార్మిటరీ నిర్మించనున్నట్టు మంత్రి తెలిపారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అని వివరించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి స్వామి కోరారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే ఊరుకోం

**మొదటి పేజీ తరువాయి**

కమిటీకి తెలియజేశారు. మద్యం మత్తులో ఉన్న యువకులు ఎవడ్రా మా డీజే ఆపేదని అసభ్యకర పదజాలంతో డ్యూటీలో ఉన్న ఎస్ఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ రవి కుమార్‌పై దాడికి దిగారు. నిమజ్జనం తర్వాత పోలీసులపై దాడిని చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అదే రోజు సాయంత్రం వైసిపి ఒంగోలు ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఒంగోలు టూ టౌన్, డిఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చారు. అరెస్టు చేసిన మా కార్యకర్తలను చూపించాలని పోలీసును కోరారు. దీంతో పోలీసులకు, వైసిపి శ్రేణులతో మళ్లీ మాటలు యుద్ధం నడిచింది. డిఎస్పీ శ్రీనివాసరావు వారికి చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినుపించుకోలేదు. దీంతో పోలీసుల విధులకు ఆటంకం కల్గించారని వైసిపి వైసిపి నేతలపై కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు.

### దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

పోలీసులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు వెంటనే తీసుకోవాలి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసు అసోసియేషన్ ప్రభుత్వానికి సూచించింది. పోలీసులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి, ప్రజల భద్రత కోసం పగలు,రాత్రులు కష్టపడతారు. పోలీసులు చేస్తున్న కృషికి సమాజంలోని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. జిల్లా ఎస్పీగా ఏఆర్ దామోదర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జిల్లా పోలీసులు సంక్షేమానికి ప్రాధాన్యతని ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులపై జరిగిన దాడిని ఖండిస్తూ, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

### పోలీసులపై దాడి అమానుషం

ఒంగోలులో విధుల్లో ఉన్న పోలీసులపై వైసిపి శ్రేణులు భౌతిక దాడి చేయడం అమానుషమని రాష్ట్ర పోలీసు అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ హజరత్తయ్య మీడియాతో అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిజిపిని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పోలీసులపై దాడి చేసిన వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సంఘం కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో 11 రోజులుగా జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో శాంతిభద్రతల కోసం పోలీసులు రాత్రి పగలు నిద్ర మానుకొని కృషి చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో విధుల్లో ఉన్న అధికారులపై దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాలలను పిపిపి మోడల్‌లో నిర్మిస్తాం

**మొదటి పేజీ తరువాయి**



మెడికల్ కాలేజీలను మొదట విడతగా పూర్తి చేస్తామని, రాష్ట్రంలో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు మెడిసిన్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం కల్పించింది ఎన్డీఏ ప్రభుత్వం అని చెప్పారు. వెలుగొండ పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని, వెలిగొండ పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి స్వామి అన్నారు.

# 11న బాపట్లకు రానున్న డిప్యూటీ సీఎం

**మొదటి పేజీ తరువాయి** కావాలన్నారు. మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజల అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు. అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు. హెలీప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు. స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ శాఖ, డ్వామాశాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం కృషి చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: హెచ్‌ఐవి ఎయిడ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు పోలీసు వ్యవస్థ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు రూపొందించిన హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కోసం 60 రోజులు పాటు విస్తృత ప్రచారం నిమిత్తం ఇంటెన్సిఫైడ్ ఐఈసి అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాశాలల కు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద పాఠశాలలు వివిధ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు



వారికి అర్థమయ్యే విధంగా అవగాహన కలిగించటకు రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం, క్యూఆర్ కోడ్ స్టిక్కర్స్‌ను ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది సమాజంలో సమూలంగా నిర్మూలనయింది అనే చాలా మంది ప్రజలు యువత భావనతో ఉన్నారని కానీ హెచ్‌ఐవి అనే వ్యాధికి నేటికీ అనేకమంది గురవుతున్నారని దీనికి ముఖ్య కారణం యువత అతి చిన్న వయసులోనే మాదకద్రవ్యాలకు బానిసలై ఆ మత్తులో విచక్షణ కోల్పోయి విచ్చలవిడి శృంగారానికి పాల్పడడం ద్వారా హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారని ఇది చాలా బాధాకరమైన ఆయన పేర్కొన్నారు.



## హెచ్‌ఐవి నియంత్రణ, మత్తు పదార్థాలపై అవగాహన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్, గవర్నమెంట్ కాలేజీలో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐఈసి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో హెచ్.ఐ.వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది. ఎలా వ్యాప్తి చెందదు. హెచ్.ఐ.వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో తెలియచేయడం జరిగింది. క్షయవ్యాధి, సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది. కండోమ్ ఉపయోగం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ యాక్ట్ 2017 గురించి తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శర్మ, టీచర్లు వెంకటమ్మ, మేడం శోభారాణి, శ్రీనివాసరెడ్డిసార్, హెచ్.ఓ.సి సిబ్బంది, ఓఆర్‌డబ్ల్యూ భవాని, రిబ్కా, సునీత, 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## శక్తి సముపార్జన కోసం దేవీ నవరాత్రులు

కర్లపాలెం, మేజర్ న్యూస్.గ్రామంలోని హిందువులందరూ ఐక్యతగా ఉంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని బాపట్ల జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకర్ రావు పిలుపునిచ్చారు. కర్లపాలెం మండలం బుద్దాం గ్రామ రామాలయంలో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ధార్మిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హేమ శంకరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు దేవీ నవరాత్రులను శక్తి సముపార్జన కోసం శక్తి స్వరూపిణి అయిన కనకదుర్గమ్మ అమ్మవారిని పూజించి శరన్నవరాత్రులుగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ధార్మిక సమితి సభ్యులు అగ్నిహోత్రం ఫణి, యాబలూరి వెంకట వేణుమాధవ్, గోకరాజు సత్యనారాయణ రాజు, బొమ్మిశెట్టి ప్రభాకర్ రావు ,మంతెన సీతారామరాజు, సత్యనారాయణరాజు, నాగరాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు

## బావాజీపాలెంలో రైతులకు యూరియా పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని మీ చేనుకు సరిపడవలసిన మేరకే తీసుకువెళ్లాలని జడ్పిటిసి సభ్యులు నారా సుబ్బయ్య తెలియజేశారు. సోమవారం మండలములోని బావాజీపాలెం గ్రామంలో రైతు సేవ కేంద్రం ద్వారా మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయరాజు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమంలో సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ రైతులకు యూరియా అందించడంలో పై అధికారులతో సంప్రదించి యూరియా కొరత లేకుండా చేస్తున్నారని అన్నారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్ .విజయరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో మరియు



వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు విడతల వారీగా యూరియా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యూరియా సమృద్ధిగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నజీర్ అహ్మద్, నిజాంపట్నం వ్యవసాయ సహకార అరపతి సంఘం అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, డైరెక్టర్ రబని, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఉచితంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ మెటీరియల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టరు సిబ్బంది పాల్గొనడం జరిగింది. గవర్నమెంట్ స్కాలర్షిప్ కోసం ఎంట్రన్స్ టెస్ట్ మెటీరియల్ యన్ఎంఎంఎస్ 10 మందికి ఉచితంగా సప్లై చేశారు. ఈ మెటీరియల్ ద్వారా బాగా చదువుకొని గవర్నమెంట్ ద్వారా మెరిట్ స్కాలర్షిప్ సంవత్సరానికి రూ.12వేలు పొందే అవకాశం ఉంది. 400 రూపాయలు విలువ చేసి పుస్తకం గవర్నమెంట్ స్కూల్ పిల్లలు కొనలేరు కాబట్టి ఈ విషయాన్ని గమనించిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు యస్.కాశింవలి టీచర్ మాట్లాడుతూ పిల్లలు ఇష్టంతో కష్టపడి చదివినట్లయితే మంచి ఫలితాలు సాధిస్తారని తెలియజేస్తారు ప్రతి ఒక్కరూ పోటీ తత్వంతో చదివి మంచి మార్కులుతో పాస్ కావాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ హెడ్మాస్టర్ పాఠశాల సిబ్బంది, ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ అధిపతి నంద్యాల కాశిం వలి పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో యూరియా

రేపల్లె, మేజర్‌న్యూస్: రైతుల అధికంగా యూరియా వాడకుండా శాస్త్రీయంగా తెలిపిన పద్ధతి ప్రకారం వాడాలని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు కోరారు. సోమవారం మండలంలోని ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ నందు వ్యవసాయ శాఖ రెవెన్యూ పోలీసు వారి ఆధ్వర్యంలో ఎరువుల పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మోతాదులో ఎరువు లను వాడి అధిక దిగుబడులను సాధించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మహే ష్ బాబు మాట్లాడుతూ రైతులందరూ కూడా ఆందోళన చెందవద్దు ప్రతిరోజు కూడా యూరియా మనకు పుష్కలంగా వస్తాయని అందరూ క్రమ పద్ధతిలో పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ గానికొలు రైతు కార్డు లేదా సాగు ధ్రువీకరణ పత్రము దీనితో పాటుగా ఆధార్ కార్డు జిరాక్స్ తో సంప్రదించాలని కోరారు. మన మండలంలో పిఎసిఎస్ ద్వారా 527 మెట్రిక్ టన్నులు జిడిసిఎంఎస్ ద్వారా 198 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాల ద్వారా 208 మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే నేటి నుంచి కెతేపల్లి పిరాట్లంక అరవపల్లి , రాజు కాలవ కారు మూరు చోడేపాలెం గ్రామాలకు యూరియా ఎరువులు రానున్నాయి రైతులు గ్రామాల్లో సంబంధిత పత్రాలతో సంప్రదించాలి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ మల్లిఖార్జున రావు వారి పోలీసు సిబ్బంది వ్యవసాయ సిబ్బంది సుమంత్ ,లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు సొసైటికి సెక్రటరీ నాగజ్యోతి, ఆరే పెదలంక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవిపై ప్రజా చైతన్యం అవసరం

### హ్యాండ్ బుక్, క్యూఆర్ కోడ్ స్టిక్కర్‌లను ప్రారంభించిన జిల్లా అధికారులు


బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జిల్లాలోని స్కూల్స్, కళాశాలలో, గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహ కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన హ్యాండ్ బుక్ మరియు హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్‌లను సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మరో అతిథి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ జిల్లాలో రెండు నెలల పాటు ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్‌పై రూపొందించిన హ్యాండ్ బుక్, హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ చేస్తున్నామన్నారు. ఈ ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్‌కి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎమ్.మెర్సియ, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, హెల్ప్ టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ సాగర్ పాల్గొన్నారు.

## సరిపడా యూరియా సరఫరా చేయాలి: సిపిఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: యూరియా, డిఏపి కొరతతో రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు అన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.



ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ యూరియాతో పాటు రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం అందించ కుండా ఇబ్బందులకు గురిచేస్తుందని డీలర్లు, కూటమి నేతలు కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని అన్నారు. కూటమి నేతలు కేంద్రంలో మేమే రాష్ట్రంలో మేమే డబల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉన్నదని గొప్పలు చెప్పుకుం టున్నప్పటికీ ప్రభుత్వం ముందుచూపు లేని కారణంగా రైతులకు అవసరమైన యూరియా డిఏపి అలాగే ఇతర ఎరువుల కొరత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి.పి.రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, కాసిం పీరా, రాము, పుట్ట సుబ్బారావు, అంకమ్మ రాపూరి కోటయ్య, పి.శ్రీను, యు.వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ టిడిపి అధ్యక్షులు ఫిరోజ్‌కు అభినందనలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ ఫిరోజ్‌ను మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరివాడైన ఫిరోజ్‌ను పట్టణ టీడీపీ అధ్యక్షులుగా నియమించడం సంతోషకరమన్నారు. ఫిరోజ్ మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు అధ్యక్షులు పచ్చవ చంద్ర శేఖర్, బీసి సెల్ నాయకులు చింతలపూడి తిరుపాలు, షేక్ కరీముల్లా, ఈదర రవి, పాలూరి సత్యం, చింతలపూడి వాసు, కొబ్బరిబోండాల సుబ్బారావు, గడివేముల నారాయణ, కోమటిగుంట్ల కేశవ, త్రోవగుంట ఫిరోజ్, చెరుకూరి కాసయ్య తదితరులు ఉన్నారు.

సూర్య www.suryaa.com



# వీరరామపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వీర రామాపురం గ్రామంలోనికి బస్సు రావటం లేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం ఊరూరా మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని వీర రామాపురం గ్రామ స్త్రీలకు ఆ అవకాశం రాకపోవడం బాధాకరమని మహిళామణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనిగిరి డిపో నుండి గుడిపాటిపల్లికి ప్రతి రోజు బస్సులు తిరుగుతున్నాయని గుడిపాటిపల్లికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే వీర రామాపురం గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవటం ఆంతర్యమేమిటో అర్థంకావటం లేదన్నారు. గతంలో రోడ్డు గుంతల మయంగా ఉందని బస్సు నిలుపుదల చేశారని ఇప్పుడు రోడ్డు పోశాక కూడా బస్సు



ఎందుకు రాదో అధికారులు ప్రజా ప్రతినిధులు ఎందుకు పట్టించు కోరో తెలియటం లేదన్నారు. రోడ్డు దగ్గర దిగి నడచి రావాలంటే వృద్ధులు గర్భిణీ స్త్రీలు అనారోగ్యంతో బాధపడేవారు పిల్లలు నడవలేక బాధ పడుతున్నారని వర్షం పడితే బస్సు నిలిచే చోట తల దాచు కోను బస్సు షెల్టర్ కూడా లేదని వర్షంలో తడుచుకుంటూ ఇల్లు చేరాలని మా బాధను ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావటం లేదని ఎవరు తీరుస్తారని అమాయకంగా అడిగారు.గతంలో నందనవనం రూట్ బస్సు గుడిపాటి పల్లి బస్సు రెండు వచ్చేవని ఇప్పుడు ఒక్కటి కూడా రావటం లేదన్నారు. వీర రామాపురం గ్రామం గుడిపాటి పల్లికి 2.5 కిలో మీటర్లు నందనవనం గ్రామానికి 5.5 కిలో మీటర్ల దూరంలో ఉంటుందని కావున ఆ గ్రామాలకు వచ్చే బస్సులను వీర రామాపురం గ్రామం వరకు పొడిగించాలని ప్రత్యేకంగా ఏమి కోరుకోవడం లేదని ఈ విషయం అధికారులు ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.



## పంటల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టొద్దు

పామూరు, మేజర్‌న్యూస్: పంటల భవిష్యత్ అంధకారంలోకి నెట్టొద్దని రైతులకు యూరియా సరఫరా తక్షణం కల్పించాలంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం తహసీల్దార్ ఆర్ వాసు దేవరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ కొందరు వ్యాపారులు యూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతులకు అవసరమైన యూరియా సరఫరా నిరంతరంగా జరిగేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, రాగిపాటి సూరిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె డిపో పరిధిలో సమస్యల పై ఆర్టీసీ ఉద్యోగుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటాలకు రావాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏం.అయ్యప్పరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎస్ డబ్ల్యు ఎఫ్ యూనియన్ రేపల్లె డిపో నూతన కమిటీకి కార్యదర్శిగా ఎన్.వి.సాగర్,అధ్యక్షులుగా ఎస్.సురేష్,కోశాధికారిగా ఓయన్. రావు,గౌరవ అధ్యక్షులుగా సిహెచ్. మణిలాల్ ను ఎన్నిక చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ కి పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఏం.అయ్యప్ప రెడ్డి,బాపట్ల జిల్లా అధ్యక్షులు కుమార్,జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు యుగంధర్, గుంటూరు జిల్లా నాయకులు హరిప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీనీ కాపాడటం కోసం ప్రైవేటీకరణ వ్యతిరేకంగా గత 20 సంవత్సరాల కాలంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక పోరాటాల నిర్వహిస్తుందని ఇప్పుడు ఆర్టీసీలో ఉద్యోగుల హక్కులు పై నిర్బంధం ఎలక్ట్రికల్, ప్రైవేట్ అద్దె బస్సులు పెద్ద ఎత్తున రావడంతో ఆర్టీసీ ఉద్యోగుల భద్రత ప్రశ్నార్థకమవుతుందని,విలువైన ఆర్టీసీ స్థలాలు ప్రైవేట్ పెద్దలకు అప్పజెప్పడానికి చూస్తున్నారని ఉద్యోగుల హక్కు లతో పాటు ఆర్టీసీ పరిరక్షణ కోసం ఎస్ డబ్ల్యు ఎఫ్ చేసే పోరాటాల్లో భాగ స్వామి కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికైన కమిటీలో చైర్మన్ గా జీవిఎస్.ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా వి.నాంచారయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బీబీ. రాణి, సహాయ కార్యదర్శిగా యు.దుర్గారావు ఉన్నారు. కార్యక్రమంలో సిఐటి యు అనుబంధ సంఘాల నాయకులు వై.కిషోర్,కే రమేష్, డి.అగస్టిన్ పాల్గొన్నారు.

## రేవులో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడి మృతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పాలరేవులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తో మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన సోమవారం అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాలరేవు వద్ద జరిగింది. అడవులదీవి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం గ్రామం ఫిషర్మెన్ కాలనీకి చెందిన విశ్వనాథపల్లి రమేష్ (45) తన వద్ద ఉన్న బెండ్లు వల తీసుకుని ఆదివారం ఉదయం పాలరేవు సమీపంలో చేపల వేటకు వెళ్లాడు ఈ క్రమంలో ఉదయం వేటకు వెళ్లిన వ్యక్తి రాత్రి అయినా ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతుండగా సోమవారం ఉదయం పాలరేవు దగ్గర చిన్న కాలువలో ఎర్ర చుక్కతో వ్యక్తి కాల్వలో నీటిపై తేలుతుండగా దిండి గ్రామస్తులు గమనించి దగ్గరికి వెళ్లి చూడగా వ్యక్తి కాల్వలో నీటిపై తేలుతున్న గుర్తించి సమాచారం ఇవ్వడంతో మృతుని బంధువులు వచ్చి చూడగా విశ్వనాథపల్లి రమేష్ అని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అడవులదీవి పోలీసులు మృతుని భార్య విశ్వనాథపల్లి గోవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు పంపినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు రమేష్ కు ఇద్దరు ఆడపిల్లలు భార్య ఉన్నారు. భర్త మరణ వార్త వినడంతో వారు కన్నీరు మున్నీరుగా తలపిస్తున్నారు.

## వైసిపి అన్నదాత పోరు పోస్టర్లు ఆవిష్కరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు, మాజీ సియం జగన్మోహనరెడ్డి పిలుపుమేరకు మంగళవారం కనిగిరిలో నిర్వహించనున్న అన్నదాతపోరు కార్యక్రమం పోస్టర్లను మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి ఆదేశాల మేరకు మండల వైసిపి కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదాతలకు అండగా ఉండి సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరుతూ మంగళవారం కనిగిరిలో వైసిపి ఇంచార్జి దద్దాలనారాయణ అధ్వర్యంలో నిర్వహించనున్న అన్నదాతపోరు కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతి నిధులు నాయకులు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని వైసిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మిత్తికేల గురవయ్య, భువనగిరి వెంకటయ్య, ఎంపిటిసిలు మన్నేపల్లి వి.పెద్దన్న, బైరెడ్డి తిరుపతిరెడ్డి, బోయిన లక్ష్మయ్య, పులి రామిరెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది



కర్లపాలెం,మేజర్ న్యూస్.అక్షర జ్ఞానం అజ్ఞానంను తొలగించి ప్రపంచాన్ని మార్చగలిగిన శక్తివంతమైన సాధనం విద్య అని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న పేద గిరిజన విద్యార్థుల కు ఉచితంగా బ్యాగ్స్, పుస్తకాలు, పెన్ను, పెన్సిల్స్ మొదలగునవి అందించారు. ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం బి చైతన్య పరుద్దాం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి ఆకలి తీర్చేది అసలైన విద్య అని అన్నారు. అలాంటి విద్యను విద్యార్థులు దూరం చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి .శ్రీనివాసరావు, రాష్ట్ర గిరిజన సమైక్య ప్రతినిధి ఏకశిరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురనేని గోపీచంద్ జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గొప్ప అభ్యుదయవాది హేతువాది శ్రీ త్రిపురనేని గోపీచంద్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రత్తిపాటి సుభాషిణి మాట్లాడుతూ గోపీచంద్ లానే విద్యార్థులు తమకు తాము ప్రతి పనిని గురించి ప్రశ్నించుకుంటూ అంతరంగ శోధనతో ఉన్నత వ్యక్తులుగా ఎదగా లని ఆకాం క్షించారు. తెలుగు ఉపాధ్యాయులు మిన్నెకంటి నాగరాజు గోపీచం ద్ రచనల గురించి వారి వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. కార్యక్రమంలో పిట్టు. మల్లికార్జునరెడ్డి ,బాపూజీ, ఆదంబి ,సుజాత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎస్ఐ రవీంద్రకు ధన్యవాదాలు తెలిపిన రైతులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారి ఉడాయించడంతో డబ్బులు రావనుకొన్న ఆందోళనలో ఉన్న రైతులు ఎస్ ఐ రవీంద్రకు పిర్యాదు చేశారు. ఎస్ ఐ రవీంద్ర ప్రత్యేక చొరవ చూపి వ్యాపారస్తుని నుంచి డబ్బులు వసూలు చేసి రైతులకు అందించడంతో రైతులు ఆనందంతో ఎస్ ఐ రవీంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. వివరాలలోకి వెళ్ళితే కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామానికి చెందిన మడసాని బాలాజీ ధాన్యం వ్యాపారం చేస్తూ పొన్నూరు మండలం మాచవరం గ్రామంలోని వెలగా రామకృష్ణయ్య,మొవ్వా రాంప్రసాద్, కొల్లూరు సుబ్బారావు ల వద్ద ధాన్యం కొనుగోలు చేసి ముద్దుల మహేష్ అనే ధాన్యం వ్యాపారికి ధాన్యంను బాలాజీ అమ్మాడు. మహేష్ ధాన్యం డబ్బులు ఇస్తానన్న సమయానికి బాలజీకి ఇవ్వకుండా కుటుంబంతో సహా పరారయ్యారు. దీంతో బాలాజీ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు.కేసు నమోదు చేసి వేరే చోట ఉంటున్న మహేష్ ను చాకచక్యంగా పట్టుకొని ధాన్యం డబ్బులు రికవరీ చేసి కోర్టుకు అప్పజెప్పారు.కోర్టు ద్వారా డబ్బులు అందుకొన్న వ్యాపారి బాలాజీ రైతులకు అందజేశారు.



## విద్యార్థులకు అండగా పందిటి హరీష్

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చదువు సామగ్రి పంపిణీ జరిగింది. సోమవారం పట్టణ మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులు చదువులో వెనుకబడకూడదన్న దృష్టితో టిడిపి నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యతోనే ప్రతి ఒక్కరి భవిష్యత్ వెలుగులోకి వస్తుందని ఆ దిశగా తాము ఎప్పటికప్పుడు సహాయం చేస్తూనే ఉంటామని హరీష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి మునలయ్య, పెనల నరసింహారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, పానుగంటి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

### మృతదేహం ఏరియా ఆసుపత్రికి తరలింపు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వివాహిత మహిళా చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చీరాల మండలం ఈపురుపాలెం ఇందిరానగర్లో సోమవారం జరిగింది. అందిన వివరాల మేరకు జొన్నాదుల కౌసల్య (23) అనే మహిళకు రాము అనే వ్యక్తితో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే కొంతకాలం సజావుగానే సాగిన వారి కాపురంలో కలహాలు రావటంతో వివాహం జరిగిన ఆరు నెలలకే భర్త నుండి విడిపోయి ఇందిరానగర్ లోనే ఆమె పుట్టింటిలో ఉంటుంది. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇందిరానగర్ లోని శివారు ప్రాంతంలోని చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న ఈపురుపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కాగా మృతి గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలికి రెండు సంవత్సరాల బాబు ఉన్నారు.

## చిరుద్యోగి ఏసోబుకు ఆర్థిక సాయం



దర్శి, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాచపూడి ఏసేబు ఇటీవల అనారోగ్యం గుర్రై హార్ట్ ఆపరేషన్ చేయించుకున్నారు. పలు పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. దర్శి ఈస్ట్ పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులు టీ.నర్సిరెడ్డి రూ.1000, జి.ఎలిశమ్మ రూ.1000, సిహెచ్.వరలక్ష్మి రూ.1000, ఎం.లావణ్య రూ.1000, ఎస్.పద్మావతి రూ.1000, ఎంపీపీఎస్ చింతల పాలెం పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులు డి.కొండారెడ్డి రూ.2వేలు, ఎం.తిరుపతి రెడ్డి రూ.500లు ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీపీఎస్ ఈస్ట్ వీరయపాలెం ఎస్సీ పాఠశాలల పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎం.రఘురామిరెడ్డి రూ.1000లు, ఎంపీపీఎస్ ఎర్రఓబనపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వి.చక్రధర్ రూ.500లు, పి.ఆదిశేషయ్య రూ.500లు మొత్తం తొమ్మిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు.

## రైతులకు ఎరువులు సబ్సిడీపై అందించాలి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి కోరారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దర్శి ఎమ్ఆర్‌ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకొని రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. సచివాలయాల ద్వారా, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.హను మంతరావు, సిపిఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొంది బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందికి ఘన సన్మానం




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొంది వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందిని డాక్టర్ వెంకట్రావు డాక్టర్ మధు శంకర్ ఘనంగా సన్మానించారు. హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు పల్నాడు జిల్లాకు ట్రాన్స్ఫర్ అయ్యారు. అదేవిధంగా శంకరాపురంలో పనిచేయు ప్రియదర్శిని పోలవరం సచివాలయానికి బదిలీ అయ్యారు. పోలవరంలో పని చేయు సుమతి సచివాలయం జమ్మలమడకకు బదిలీ అయ్యారు. అదేవిధంగా మోజల్లపల్లిలో పనిచేయుచున్న శారద మోదేపల్లి పిహెచ్సికి బదిలీ అయ్యారు. ఉమామహేశ్వరపురంలో పని చేయి జానకి, జమ్మలమడుగులో పనిచేయు పద్మాంజలి తాళ్లూరు పిహెచ్సికి బదిలీ అయ్యారు. అదేవిధంగా రెగ్యులర్‌గా పని చేయు సుధా అగ్రహారం నుండి మేదరమెట్ల పిహెచ్సికి బదిలీ అయ్యారు. అదేవిధంగా శంకరాపురం నూజిళ్లపల్లి, నాయుడుపాలెం, పూరిమెట్ల, మారెళ్ళ గ్రామాలకు నూతనంగా ఏడుగురు ఏఎన్ఎంలు రావడం జరిగింది. గ్రామాలలో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఏఎన్ఎంలు పాత్ర ఎంతో ప్రాధాన్యత చెందిందని డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వెళ్లినవారు అక్కడ కూడా మంచి స్ఫూర్తితో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. నూతనంగా వచ్చిన వారు సేవలు అందించడంలో ముందుండాలని పిహెచ్సికి మారెళ్ళకు కాన్పులు చేయటంలో సేవలు అందించడంలో ఎంతో ప్రముఖమైన పేరు ఉన్నదని ఆ పేరు నిలబెట్టడానికి సిబ్బంది కృషి చేయాలని డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి.మధు శంకర్, సిహెచ్ఓ డి.వెంకట్రావు,డిప్యూటీహెచ్ఈఓ కేవీ రాజు, హెల్త్ సూపర్వైజర్స్ ఏ.అంజమ్మ, గ్రామాల్లోని సిహెచ్వోలు ఆశాలు పాల్గొన్నారు. సిహెచ్ నాగేశ్వరరావుకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా నాగేశ్వరరావు కృషి ఎంతో ప్రాముఖ్యమైందని డాక్టర్ మధుశంకర్ కొనియాడారు.

## రామ్‌నగర్ గణేష్‌ని లడ్డు రూ.77,777లు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాంనగర్ 1వ లైన్లో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద వినాయకుని లడ్డు వేలం పాటలో భక్తుడు చల్లా వెంకట్రావు రూ.77,777లకు దక్కించుకున్నారు. వినాయకుని లడ్డును వేలంపాటలు దక్కించు కున్న భక్తుడు చల్ల వెంకట్రావును వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలంపాటలో వినాయకుని లడ్డుతో పాటుగా ఇంటి వరకు మేళ తాళాలతో డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.




## చీమకుర్తి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా పార్థసారథి ప్రమాణ స్వీకారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:పట్టణంలోని జేఎండ్ ఎం కన్వెన్షన్ హాల్లో లయన్స్ క్లబ్ చీమకుర్తి నూతన కార్యవర్గ కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షునిగా చలువది పార్థసారథి, సెక్రెటరీ డాక్టర్ బి.జవహర్, కోశాధికారిగా ఎస్ అంజిరెడ్డిలచే ముఖ్య అతిథిగా హాజరైన అంబటి సుధాకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులందరితో ప్రమాణస్వీకారం చేయించారు. అంబటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ యొక్క విధివిధానాలు ఇంటర్నేషనల్ లెవెల్లో చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి పూర్తిగా వివరించడం జరిగింది. అలాగే మాజీ గవర్నర్ అయినటువంటి పి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ




గత 36 సంవత్సరాల నుండి చీమకుర్తి పరిసర ప్రాంతాల్లో చేస్తున్న సేవా కార్య క్రమాల గురించి తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ మాట్లా డుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి లైన్స్ క్లబ్ సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు చలవాది పార్థసారథి మాట్లా డుతూ నలుగురు పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ, గురుకుల పాఠశాలకి ఇడ్లీ పాత్రలను, మరొక పాఠశాలకి మైకును అందచేయడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమంతో ఇంకా ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూనె హేమ సుందరం, నూనె సుబ్రహ్మణ్యం, చలువాది బదరి నారాయణ, ఆర్ లక్ష్మీనారాయణ, మాజీ గవర్నర్ ఎన్ మోహన్‌రావు, జవహర్, లైన్స్ క్లబ్ చీమకుర్తి కమిటీ సభ్యులు లైన్స్ క్లబ్ బాబు చీమకుర్తి గెలాక్సీ ప్రెసిడెంట్ కొండవీటి ఏడుకొండలు మరియు సెక్రెటరీ ఆంజనేయులు గారు జెడ్ సి ముత్యాల ప్రసాద్, నూనె వంశీకృష్ణ,నూనె అనుదీపు తదితరులు పాల్గొనడం జరిగింది

## నేడు అన్నదాత పోరు ధర్నాను విజయవంతం చేయాలి: జడ్పిటిసి

కనిగిరి, మేజర్‌న్యూస్: రైతులకు యూరియా కొరత, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై వైయస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కనిగిరి ఆర్డీఓ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జడ్పీటీసి సభ్యులు, మండల వైసీపి అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి తెలిపారు. ఎరువుల కొరతతో అన్నదాతలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కనిగిరి రూరల్ 25 పంచాయతీల నుంచి భారీగా రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు, వివిధ విభాగాల అధ్యక్షులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అన్నదాత పోరుకు తరలిరండి: అన్నా పిలుపు




పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు మార్కాపురం గడియార స్తంభం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు జరగనున్న అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, వైసీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు అన్నారు. రైతులు వారి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, పంట నష్టపరిహారం అందక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో ఉందని, రైతు కష్టాల్లో ఉంటే యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించి దళారీ లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశం మీద రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం అన్ని ఆర్డీఓ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, రాష్ట్ర అంగన్వాడీ వింగ్ కార్యదర్శి దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.